# DIGITAL MAGAZINES

BY

way2news

#IndiaReadsWay2News

NEXT LEVEL

SHORT NEWS

हिंदी | தமிழ் | తెలుగు | ಕನ್ನಡ | മലയാളം

मराठी | ગુજરાતી | বাংলা

Trusted By **5Crore** Indians


way2news
#IndiaReadsWay2News
01st April
రైతు నేస్తం
Every Friday
ఇంట్లోనే ఈ 8 రకాల కూరగాయలను పెంచడానికి ప్రయత్నించండి
SWIPE LEFT

# మిరపకాయ

6–8 అంగుళాల వ్యాసం కలిగిన చిన్న కుండీలో మిరపకాయలను సులభంగా పెంచుకోవచ్చు.

- ముందుగా మిరప గింజలను నేల ఉపరితలంపై చల్లి, వాటిని అదే మట్టి మిశ్రమంతో కప్పండి.
- మిరప మొలకలు 4 నుంచి 5 అంగుళాలకు చేరుకున్నట్లు గుర్తించాక వాటిని ప్రత్యేక మొక్కల కుండీలోకి బదిలీ చేయండి.



(మిరప మొక్కలకు 5–7 గంటల పాటు సూర్యకాంతి తగిలేలా చూసుకోవాలి)

(పంట సమయం మనం ఎన్నుకున్న రకాన్ని బట్టి ఉంటుంది)

# టమాటో

- 5 నుంచి 6 అంగుళాల పొడవు ఉన్న టమాటో మొలకలను కొనండి. దిగువ ఆకులను తీసివేసి, పెద్ద కుండలో 3–4 అంగుళాల లోతులో పాతి, నీరు అందించాలి.

- మొక్క పొడవుగా పెరిగేకొద్దీ వాటికి పక్కన కర్ర పాతి, తాడుతో కట్టాలి.



- ప్రతి మొక్కకు 15 రోజులకు ఒకసారి 2 దోసిట్లలో కంపోస్టు ఎరువు అందించాలి.

- పంట కాలం 35 నుంచి 45 రోజులు

# వెల్లుల్లి

- మొలకెత్తడానికి ఎక్కువ అవకాశం ఉన్న వెల్లుల్లిలోని చిన్నపాయను ఎంచుకోవాలి.
- నేలలో చదునైన దిగువ భాగాన్ని విత్తండి, నేల ఉపరితలం పైన మిగతా భాగం ఉండేలా చూసుకోవాలి.
- ఎక్కువ నీరు అందించకూడదు.



(5–7 గంటల సూర్యకాంతి అవసరం.)

(ఆకులు ఎండిన తర్వాత కోతకు సమయం వచ్చినట్లు గుర్తించాలి)

# పచ్చి బఠానీలు

- త్వరగా మొలకెత్తడం కోసం పచ్చి బఠానీలను విత్తడానికి ముందు నీటిలో 12 గంటల పాటు నానబెట్టాలి.
- మొక్కల మంచి పెరుగుదల కోసం విత్తనాలను 4 నుంచి 6 అంగుళాల దూరంలో విత్తండి.
- బఠానీలకు తేమతో కూడిన నేల అవసరం. సూర్యకాంతి బాగా తగిలేలా ఉండాలి.
- మొక్క పెరుగుతున్నప్పుడు వాటికి పక్కనే కర్రలు పాతి దారంతో కట్టాలి.
- పంట సమయం – 3 వారాలు



# ముల్లంగి

"ముల్లంగి వేగంగా పెరిగే కూరగాయలలో ఒకటి"

- వదులైన, బాగా ఎండిపోయిన, ఇసుక నేల ముల్లంగి పెరుగుదలకు అనువైనది.
- ముల్లంగి విత్తనాలు విత్తిన తర్వాత, అవి మొలకెత్తితే.. మొలకల మధ్య 1-2 అంగుళాల ఖాళీ ఉండేలా చూసుకోవాలి.



- మట్టిని తేమగా ఉంచడం కోసం తరచుగా నీరు పెట్టాలి.

( మూలాలు 1-1.5 అంగుళాల వ్యాసంలో ఉన్నప్పుడు, 25 రోజుల్లో పంట కోయవచ్చు)

# క్యాబేజ్ & కాలీఫ్లవర్

- క్యాబేజ్ మరియు కాలీఫ్లవర్ విత్తనాలు రెండింటిని ఒకే కుండీలో విత్తవచ్చు
- 4 నుంచి 5 అంగుళాల ఎత్తు పెరిగిన తర్వాత వాటిని వేరే కుండీలోకి మార్చాలి.
- మట్టి ఎప్పుడూ తడిగా ఉండేలా నీటిని అందిస్తూ ఉండాలి.
- రోజుకు 5 నుంచి 7 గంటల పాటు సూర్యకాంతి తగలాలి.
- పంటకాలం 90 రోజులు



# క్యారెట్

- 12-15 అంగుళాల లోతైన కంటైనర్ తీసుకొని గార్డెన్ మట్టి, కంపోస్ట్ & నది ఇసుకను సమాన నిష్పత్తిలో కలపాలి. ఆ తర్వాత ఆ మట్టిలో క్యారెట్ విత్తనాలను విత్తండి.
- క్యారెట్ విత్తనాలు మొలకెత్తిన తర్వాత, క్యారెట్ మొలకల మధ్య 2 అంగుళాల ఖాళీ ఉండేలా నాటుకోవాలి.



(పంట సమయం 60 రోజులు)

way2news
#IndiaReadsWay2News

# Liked our content

Share it with your loved ones

# 5,00,00,000

## యూజర్లు విశ్వసించిన యాప్

Download Now

GET IT ON Google Play

Download on the App Store